AP 4PG 18 11 202 5 TUESDAY qxp_Layout 1 18-11-2025 10:47 AM Page 2



## ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన



యాడికి, నవంబర్ 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని చర్చి సమీపములో ఉన్న శ్రీ బాలాజీ క్లినిక్, దేవి మెడికల్ స్టోర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు గణనీయంగా స్పందించారు. బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్, బ్లడ్ గ్రూప్, బరువు, పల్స్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించిన ఈ శిబిరానికి మొత్తం 185 మంది వివిధ వ్యాధులతో హాజరయ్యారు. వైద్యులు హరిబాబు నాయక్, తరుణ్ నాయక్, ప్రసన్న కుమార్ వారు హాజరైన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందించారు. అనంతరం దేవి మెడికల్ స్టోర్ య-జమాని రమేష్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరం కోసం రక్త పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ తదితర కార్యక్రమాలపై దాదాపు రూ.70 వేల ఖర్చును శ్రీ బాలాజీ క్లినిక్ దేవి మెడికల్ స్టోర్ యజమాని రమేష్ స్వయంగా భరించడం విశేషం. ప్రజలకు సేవ చేయాలనే భావంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులకు టిసిఎస్ బహుమతులు



యాడికి, నవంబర్ 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో టిసిఎస్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో టిసిఎస్ కంపెనీ ప్రతినిధులు విజేతలకు బహుమతులు అందజేశారు. సీనియర్ విభాగంలో రూప దీపిక, లలిత, కీర్తన మొదటి మూడు స్థానాలు దక్కించుకోగా, జూనియర్ విభాగంలో ప్రణతి, నసీర్ బాబా, మోక్షిత వరుసగా మొదటి, రెండవ, మూడవ స్థానాలను సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అయేషా మాట్లాడుతూ, స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో రాణించడం గర్వించదగిన విషయం. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన టిసిఎస్ ప్రతినిధులు సురేష్, హరి లకు పాఠశాల మేనేజ్మెంట్ తరఫున నాగేంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేడు శ్రీ చౌడేశ్వరి దేవి నవ జ్యోతుల మహోత్సవం



యాడికి, నవంబర్ 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్‌లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో నేడు నవజ్యోతుల మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. నేటి ఉదయం 5 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకం జరగనుంది. సాయంత్రం 7 గంటల నుండి జ్యోతుల కార్యక్రమం ప్రారంభమగును. అనంతరం మంగళవారం రాత్రి (తెల్లవారితే బుధవారం నాలుగు గంటలకు) దేవర ఇంటి నందు నుండి నవజ్యోతులను భక్తులు తలపై పెట్టుకుని పురవీధుల గుండా అమ్మవారి భక్తి పాటలతో శ్రీ చౌడేశ్వరి ఆలయం వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ కుల బాంధవులు, ప్రజలు భక్తి భావంతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు

## ఈ నెల 19న మెగా రక్తదాన శిబిరం



యాడికి, నవంబర్ 17 (అనంత ప్రభ)

ఈ నెల 19వ తేదీన నిర్వహించే రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డి పిలుపునిచ్చారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఈ నెల 19వతేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేసారు. ఈ రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రి వారికి అందజేయనున్నామన్నారు. వారు అక్కడ చికిత్స పొందే గర్భవతులకి, తలసేమియా రోగులకు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాద బాధితులకు ఆ రక్తాన్ని ఎక్కించి వారిని ప్రాణాపాయం నుండి రక్షిస్తారన్నారు. కనుక ఈ రక్తదాన శిబిరంలో జర్నలిస్ట్ మిత్రులు, యాడికి మండల యువకులు, సమీప మండలాల యువకులు అందరూ పాల్గొని రక్తదానం చేయాలని కోరారు

## శ్రీ చౌడేశ్వరి దేవి మాతకు కార్తీక మాసం ప్రత్యేక పూజలు



యాడికి, నవంబర్ 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని ఆలయ కమిటీ మరియు భక్తాదులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి మహాభిషేకం చేపట్టారు. సాయంత్రం భక్తులు, కళాకారులు కలిసి భక్తిగీతాలు, నృత్యాలు, ఖడ్గపద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు జరపగా, ఆలయ ప్రాంగణం భక్తి పరవశంతో మార్మోగింది. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమము నిర్వహించిన లింగం చంద్రశేఖర్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అగాపే వృద్ధాశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం



యాడికి, నవంబర్ 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీ ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో ప్రత్యేక కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడిందని ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు-సూదన్ రాజు , వారి సతీమణి డాక్టర్ సునీత కలిసి ఆశ్రమంలో ఉన్నవారితో పాటు బయటి ప్రాంతాల నుండి వచ్చినవారికి కూడా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి విస్తృత స్పందన లభించగా, దాదాపు 100 మంది రోగులకు పూర్తిసా-యి కంటి పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా 80 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయగా, మిగిలిన 10 మందికి ఉచిత కంటి ఆపరేషన్లకు రిఫరల్ ఇచ్చి ప్రత్యేక సహకారం అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని అగాపే ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, వారి సతీమణి ఎమిమా, భాష పర్యవేక్షించి సేవా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించారు. ఆశ్రమ నివాసులు, స్థానికులు ఉచితంగా నిర్వహించిన ఈ కంటి పరీక్షలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమం తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## పార్టీ కోసం పని చేసాం ప్రాధాన్యతలు ఇవ్వండి...



అనంతపురం, నవంబర్ 17 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు టీజీ భరత్ ను కర్నూలులోని ఆయన కార్యాలయంలో కలిసి.వినతి పత్రం సమర్పించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ మార్కెట్ మహేష్.. ఈ సందర్భంగా మార్కెట్ మహేష్ శిరిశాల రాంబాబు మాట్లాడుతూ...

2019 లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఇప్పటి వరకు రాక్షస పాలనను తట్టుకొని నాలుగు సంవత్సరాల పాటు అనంతపురం నగరంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాం... ఎన్నో కేసులు బనాయించినామేము తెలుగుదేశం సైనికుడగా పార్టీ కోసం వెన్ను చూపకుండా పార్టీ గెలుపుకైమా సాయ శక్తులు పనిచేసిన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకూడదని పనిచేసిన వారికి పదవులు వస-్తున్నాయని... విచారించి వాస్తవాలు తెలుసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు యశ్వంత్ రాయల్,రుద్రంపేట పంచాయతీ ప్రధాన కార్యదర్శి వడ్డే మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

అనంతపురం ఇన్చార్జ్ మంత్రి వర్యులు భరత్ కు వినతిపత్రం సమర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు.మరియు అభిమానులు తమనాయకుడు కోసం పగలు అనకా రాత్రి అనకా మేము పార్టీ కోసం ఎన్ని సంవత్సరాలనుండి కష్ట పడినా మమ్ములను పార్టీ ఒక కార్యకర్త గా గానే తప్ప మాకు పార్టీకోసం ఎంత కష్టపడి పనిచేసిన మాకు ఏ పదవి మాకు దక్కలేదు అంటూ ఆవేదన తెలిపారు

## కుక్కల దాడితో 16 గొర్రెల మృతి - గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలి




శింగనమల, నవంబర్ 17 (అనంత ప్రభ)

కుక్కల దాడితో 16 గొర్రెల మృతి చెందడంతో దాని మీదే ఆధారపడుతున్న గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్ల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్లపోతలయ్య సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య కోరారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జమ్మలదిన్నె గ్రామానికి చెందిన పుట్లయ్య యాదవ్ తన జీవన ఉపాధి కోసం గొర్రెలపై పెట్టుబడి పెట్టి జీవనం సాగించేవారు అన్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో ఉన్న వీధి కుక్కలు గొర్రెల పై దాడి చేయడంతో 16 గొర్రెలు మృతి చెందడం జరిగిందన్నారు. ఒక్కసారిగా 16 గొర్రెలు చెందడంతో పుట్ల యాదవ్ కుటుంబం రోడ్డును పడిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గొర్ల కాపర్ ని విచారించి తగిన ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా , కార్యదర్శి సివి హరికృష్ణ, జిల్లా అధ్యక్షులు సి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ - పోస్టర్స్ విడుదల



రాయదుర్గం, నవంబర్ 17 (అనంత ప్రభ)

రాయదుర్గంలో నవంబర్ 27వ తేదీన జరిగే క్రిస్మస్ వేడుకల పోస్టర్స్ ను పాస్టర్స్ విడుదల చేశారు రాయదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే క్రిస్మస్ వేడుకలు సందర్భంగా రాయదుర్గం పట్టణంలోనీ కనేకల్లు రోడ్డులో గల చింతపండు మార్కెట్ యార్డ్ మైదానం స్థలములో సాయంత్రం 4 గంటలలినుండి రాత్రి 9:30 నిమిషాలలివరకు

క్రిస్మస్ మహోత్సవ సువార్త సభలి ఏర్పాటు చేస-్తున్నట్లు

పాస్టర్స్ కమిటీ సభ్యులు తెలియజేశారు . సభ వివరాలతో కూడిన పోస్టర్స్ ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గౌరవ-నీయులు శ్రీ కాలవ శ్రీనివాసులు గారి చేతులమీదుగా కమిటీ సభ్యులు విడుదల చేశారు. బెంగళూరుకు చెందిన

రెహబోతు మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ గారు మరియు ప్రాజెక్టు క్రైస్ట్ ఆఫ్ ఇండియా ఫౌండర్ పాస్టర్ ఆనంద్ రాజుగారు సభ లో క్రిస్మస్ సందేశాలు వినిపిస్తారని తెలియజేశారు.

కావున ప్రతి ఒక్క పౌరుడు ఈ సభ లో పాల్గొని దేవుని యొక్క వాక్యాన్ని వినాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పాస్టర్ ఐజక్ శామ్యూల్ గారు అధ్యక్షులు పాస్టర్ జి జయ చంద్రబాబు గారు ఉపాధ్యక్షులు పాస్టర్ జె కిరణ్ కుమార్ గారు ప్రధాన కార్యదర్శి పాస్టర్ టి ప్రేమ్ కుమార్ గారు సహాయ కార్యదర్శి పాస్టర్ ఎం పౌలు గారు

మరియు పాస్టర్ డేవిడ్ గారు పాస్టర్ శ్యామ్ గారు పాస్టర్ థామస్ గారు పాస్టర్ మంజునాథ గారు పాస్టర్ శామ్యూల్ గారు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ ఎల్ సీ కాలువ పక్కనే మట్టిని తవ్వి తీసుకోవడమే నేరం



రాయదుర్గం, నవంబర్ 17 (అనంత ప్రభ)

రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలానికి సంబంధించిన అధికార పార్టీ నాయకులు కర్ణాటక కాంట్రాక్టర్స్ తో కుమ్మక్కయి సహజ వనరులను దోచేయడం దారుణం అని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం ఇన్చార్జి గౌని ప్రతాప్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడడం జరిగింది.

కాదేదీ దోపిడీకి అనర్హం అన్నట్టుంది కూటమి ప్రభుత్వ నేతల చర్యలు, హెచ్ ఎల్ సీ కాలువ పక్కనే మట్టి కోసం గుంతలు తీయడం, వాటిపై న్యూస్ పేపర్స్ లో వార్తలు రాగానే భూమిని చదును చేస్తున్నామని బుకాయించడం, కాలువ గట్టులో మట్టి దంధా, హెచ్ ఎల్ సీ కి పొంచి ఉన్న ప్రమాదం అన్న శీర్షిక ఈ నాటి సాక్షి, ఈనాడు తదితర న్యూస్ పేపర్లో వచ్చిన వార్తకు స్పందిస్తూ గౌని ప్రతాప్ రెడ్డి, కర్ణాటక అధికారులకు ఫోన్లో సంప్రదించి భాధ్యులపై వెంటనే చర్య తీసుకోవలసినదిగా డిమాండ్ చేశారు, కర్ణాటక అధికారులు కూడా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆయన ఒక వీడియో ప్రకటన ద్వారా తెలిపారు.

ఇది ఇలాగే కొనసాగితే మరియు ఇలాంటి అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు ఎక్కడ జరిగినా జీ పీ ఆర్ హెల్ప్ లైన్ ఐన 73865 66233 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయండి అని ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టు వ్యాధి సర్వేపై శిక్షణా



ఉరవకొండ, నవంబర్ 17 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల కు ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ఇంటింటా నిర్వహించనున్న కుష్టు వ్యాధి సర్వే(ఎల్సిడిసి)నిర్వహణ గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ ఆషా కార్యకర్తలు వలంటీర్ ప్రతిరోజూ గృహ సందర్శన చేసి కుష్టు లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వైద్యులకు రెఫర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య హెల్త్ సూపర్వైర్లు శేఖర్ స్వర్ణలత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోపుదుర్తి ఇంటా పెళ్లి సందడి కేతిరెడ్డి పెద్దారెడ్డి కి ఆహ్వానం



తాడిపత్రి, నవంబర్ 17 (అనంత ప్రభ)

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గారికి వెడ్డింగ్ ఇన్విటేషన్ అందజేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురి ఈ నెల నవంబర్ 23న వివాహానికి రావాలంటూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గారికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు. వారి నివాసానికి వెళ్లిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు. వెడ్డింగ్ ఇన్విటేషన్ అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న కోరారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొళ్ళ బొజ్జి రెడ్డి



అనంతపురం, నవంబర్ 17 (అనంత ప్రభ)

అనంతపురం నేడు విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్, కమిషన్ మెంబర్ల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఎస్టి కమిషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొళ్ళ బొజ్జి రెడ్డి గారు, కమిషన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప గారికి, ఇతర కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికారి ఎన్.రాజశేఖర్




అనంత, నవంబర్ 17 (అనంత ప్రభ)

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అనంతపురం భీమారావు ఆదేశాల మేరకు పెన్షనర్ల భవనమునందు తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 గురించి న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు సీనియర్ న్యాయవాదులు నల్లప్ప హరికృష్ణ పెన్షనర్ల ప్రెసిడెంట్ మరియు కార్యదర్శి పర్మినెంట్ లోక్ అదాలత్ మెంబర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెన్షనర్లకు చట్టాలు మరియు వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి అని వివరించారు. పెన్షనర్లకు ఉచిత న్యాయ సహాయం గురించి న్యాయ సలహాలు హెల్ప్ లైన్ వన్ ఫైవ్ వన్ డబల్ జీరో గురించి వివరించారు


